# శిథిల శిఖరాలు

## ఆర్. రత్నా జోసెఫ్

"టెలిగ్రాం సార్!" బయట కేక వినపడింది.

తడబడుతూ క్రిందికి దిగివచ్చాను. తొట్రుపాటుతో తలుపు తెరిచాను. ఎదురుగా టెలిగ్రాం పట్టుకొని మెసెంజరు నించున్నాడు. సంతకంచేసి తీసుకున్నాను.

అతను వెళ్ళిపోయాడు.

చేతులు వణుకుతున్నాయి. గుండె సంస్పందనలో ఏదో అపశ్రుతి ధ్వనించింది. మనసు చిక్కబట్టుకొని కవరు చించాను.

"చంద్రం, సంధ్యలకు,

ఈ రోజే మెయిల్లో వస్తున్నాను. స్టేషను దగ్గర కలుసుకోండి. రవి."

స్తంభించిపోయాను. శరీరంలో రక్తం, ఆవిరై దేహమంతా తడిసిపోయింది. గుండెలో నుంచి ఉద్వేగంగా సల సల కాగే చమురు ప్రవహిస్తూ ఉంది. మనసులో వేయి సూదులు గుచ్చుకొంటున్నాయి. శరీరంలోని ప్రతి కీలూ పట్టు సడలింది. నీరసంగా ఉంది.

క్షణంలో బాధల సంకేతంగా మారిపోయాను. మూర్తీభవించిన అశక్తతను పాదాలు ఈడ్చుకొని పోయినాయి.

సోఫాలో నిస్తబ్ధంగా కూలిపోయాను.

సలుపు పెడుతున్న మనసు ఈ మానసపు యుద్ధము ఈసడించుకొంటూ ఉంది. శ్రమలో కొట్టుకులాడుతున్న హృదయం నా బలహీనతను దుమ్మెత్తిపోస్తూ ఉంది.

తప్పు చేశాను. ఎందుకు చేశానో ఈనాటికీ ప్రశ్నగానే మిగిలిపోయింది. అంతరంగం అంతరాంతరాల్లో యిప్పటిదాకా చిత్రవధ చేస్తున్న మనస్సాక్షి విజృంభించింది. నిలదీసి అడుగుతూ ఉంది.

ఎందుకు ఇంత అఘాయిత్యం చేశావు? నీకు జీవం పోసిన వ్యక్తి జీవితాన్ని నిలువునా ఎలా కూలద్రోయగలిగావు?

ఏం సమాధానం చెప్పను? మూడు నెలలు తుకతుక ఉడికిపోయిన నా మెదడు ఏమీ బదులు పలికే స్థితిలో లేదు.

బావురుమని ఏడ్చి, ఆ ఏడుపుతో బాధను బయటికి పంపుదామని విఫల ప్రయత్నం చేశాను.

***అనుకొన్నది ఏదీ అనుకొన్నట్లు జరుగదు. పైగా అనుకోనిది జరుగుతుంది. మనుషులు ప్రయాసతో నిర్మించుకొన్న పునాదులే కూలిపోతాయి.***

కుమిలిపోయే గుండెను కుదుటబరుచుకోలేను. అలమటించిపోతున్న మనసును అదుపులో పెట్టుకోలేను.

ఏం చేయాలి? ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలి?

లోలోన ఎడతెగని ప్రశ్నల ప్రతిధ్వనులు వికటంగా విలయతాండవం చేస్తూ ఉన్నాయి.

ఈ సంఘర్షణ తాకిడికి తట్టుకోలేను.

చచ్చిపోవాలి.

ఏనాడో ఆ పని చేయాల్సింది. కాని చేయలేకపోయాను. ప్రాణంమీద తీపితో కాదు. సుఖాలపైన ఆశతోనూ కాదు.

నాలో ఆ క్షణం పిరికితనం కరిగిపోయింది. మొండి ధైర్యంతో బ్రతకాలనుకున్నాను.

దేన్నుంచి దూర దూరాలకు పారిపోవాలనుకొన్నానో దాన్నే బిగువుగా హత్తుకోవాలన్న ఆరాటం పెరుగుతూ ఉంది.

బ్రతకలేను. చచ్చిపోవాలన్న వాంఛలేదు. కాని బ్రతకలేకపోతున్నాను కాబట్టి చచ్చిపోవాలి.

ఇంతకాలం చావలేకనే బ్రతికాను. ఇప్పుడు బ్రతకలేక చావాలనుకోవటం? ఈ స్థితిని ఏమనాలి?

భగవాన్! ఈ స్థితికి లాగి నన్ను చిత్రహింసల పాలుచేయటానికి జీవితంలో చేసిన ఒకే ఒక తప్పు తప్ప యింకేమీ కారణం చూపలేవే—ఎందుకు నన్నింత ఆ గతి పాలుచేశావు? ఈ హింసల బోనునుండి విముక్తి పొందే మార్గం ఏమిటి?

తల పగలగొట్టుకున్నా దారి ఏదీ అన్వేషణకు అందటం లేదు.

ఆలోచనకు కూడ నేనంటే అసహ్యమే జనిస్తుంది.

ఔను మరి!

పసిగుడ్డుకు ప్రాణం పోసి, ఆదరించి, చేరదీసి, పెంచి, పెద్దదాన్ని చేసి ప్రయోజకురాలి నొనర్చి, సమాజంలో ఒక నిండు ఆడదానిగా నన్ను తీర్చి దిద్దింది అత్తయ్య. నేను రవి బావకు భార్యను కావాలని, తనకు కోడలినై యింటి బరువు బాధ్యతలు మోయాలని ఆమె ఆశయం, ఆశను.

ఆమె ఆశయాన్ని నాశనం చేశాను. ఆశను వమ్ము చేశాను.

నాకు ఏ ఆదరణా లేదు. ఊరట ప్రసాదించే దిక్కులేదు.

ఎందుకు యిలా అయింది? ఎవరు బాధ్యులు?

ఏదో అజ్ఞాత శక్తి అని కుంటిసాకు చెప్పి తప్పుకు పోవలసివస్తుంది.

తల్లి కడుపునుండి ఊడిపడిన మరుక్షణమే మాతృప్రేమకు దూరమయ్యాను. కన్న తండ్రి ముఖమైనా గుర్తించలేని పసిప్రాయంలోనే నన్ను ఏకాకినిచేసి ఆయనా కన్ను మూశాడు.

తన రక్తకణంలో ఒక భాగాన్ని కాబట్టి, తన నెత్తురు ఘోషకు, ఈ పాపిష్టిదాని ఆక్రందనకు గుండెలు కరిగిపోయిన అత్తయ్య, కనికరంతో, నన్ను అనాథనైపోకుండా కాపాడింది.

పరుల కష్టాలను సహించలేని ఆమె వాళ్ళ





కోసం కష్టాలు కొని తెచ్చుకోవటానికన్నా జంకేదికాదు.

దిక్కూ దెసా లేని చంద్రానికి ఆశ్రయం యిచ్చింది. తలిదండ్రు లెవరో, కుల మేమిటో తెలియని చంద్రం మా యింటిలోనే ఒకడై పోయాడు. అనాథశరణాలయంనుంచి వచ్చిన కొత్తలో బిక్కు బిక్కుమంటూ బెరుకుగా తిరిగే వాడు. రాను రాను తానూ మాతోబాటే యింట్లో అన్ని విధాల స్వేచ్ఛగా ఉండటానికి అలవాటు పడ్డాడు.

సుధావాహినిలాటి కాలం చల్లగా కదిలిపోతూ ఉంది. ఆ అమృత స్రవంతిలో ముగ్గురం ముచ్చటగా జీవితాలు సంతరించుకొన్నాం.

ఒక రోజు...

"రవీ! నీకు చదువు పూర్తి అయింది. సంధ్యకూ వయసొచ్చింది. మీ యిద్దరూ ఒక యింటివాళ్ళయితే నా బరువు సగం తీరి పోతుంది. ఈ వేసవిలోనే మంచి ముహూర్తం చూచి మీ యిద్దరికీ వివాహం చేయాలని నా ఉద్దేశం...." కొడుకు అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలన్నట్లు అత్తయ్య అర్ధాంతరంలో ఆగిపోయింది.

"మా పెళ్ళికి యిప్పు డేం తొందరమ్మా? నాకు యింకా చదవాలనుంది. ఈ ఏడాదే రీసెర్చికి అప్లయి చేద్దామనుకొంటున్నాను."

"అది కాదు బాబూ. వయసు పాల పొంగు లాటిది. ఆడపిల్లకు అయ్యే పనులన్నీ పూర్తి చేసు కోవాలి. పై చదువులకు పోవాలంటే పెళ్ళి య్యాకే వెళ్ళచ్చు. అయినా యింటికి పెద్దవాడివి నువ్వు. నీ యిష్టం లేకుండా ఏదీ జరగదు. ఆలోచించుకొనే చెప్పు."

"అలాగే నమ్మా."

అత్తయ్య లోపలికి వెళ్ళింది. తలుపుచాటునే నించొని ఆ సంభాషణ వింటున్న నేను ఆనం దంలో తేలిపోయాను. ఎవరూ చూడకుండా తోటలోకి వెళ్ళామనుకొని వెనక్కి తిరిగాను. ఆ కదలికలో గాజులు ఘల్లుమన్నాయి. మరు క్షణంలో బావ కన్పించాడు.

"అమ్మ దొంగా! అంతా విన్నావన్నమాట! అంత సరదా పడేదానివి అక్కడే కూర్చుంటే సరి పోయేదిగా" అంటూ నా రెండు చేతులు తన హృదయానికి అనురాగంతో హత్తుకోబోతుంటే లజ్జ ఎదురుపడి లీలగా పట్టు వదిలించుకొని వెంగున యింటిముందు తోటలోకి పరుగెత్తాను.

తోటలో ఒక మూల దేవుడి గుడి. పసుపు కుంకుమ పూసుకొని చిరునవ్వు వెన్నెల మల్లె పువ్వుల్లా తళుక్కుమంటుంటే పతీ సమేతంగా ఆసీనుడై ఉన్న దేవునివైపు తదేక దీక్షగా చూస్తూ ఉండిపోయాను.

కళ్ళమీద చల్లగా రెండు చేతులు మూతలు వేశాయి. ఒళ్ళు పులకరించింది. మనసు విక సించింది. నాకు అప్పటివరకూ అనుభూతికైనా అందని ఆనంద పారవశ్యం కలిగింది.

బావ చేతులు మెల్లగా జారి భుజాలు పట్టు కొంటూంటే ఎంతో హాయిగా ఉంది. విడిపించు కొందామన్న బుద్ధి పుట్టలేదు. ఎంతసేపైనా అలాగే ఉండిపోవాలనిపించింది.

చిలిపిగాలి వేగం పెంచుకుంది. పూలచెట్లు సంతోషంగా ఊగి పోయినాయి. పూలన్నీ ప్రశాంతంగా నవ్వుకున్నాయి. సురపొన్న క్రింద నుంచున్న మాపైన జల్లున వాన కురి సింది. పుష్పాలు గిలిగింతలు పెడుతూ— మమ్మల్ని మధ్యవర్తులుగా చేసుకొని నేలకు పూల పూత పూసినాయి.

ఆ కొన్ని క్షణాలూ మధురంగా మనసులో మమతను రగిలించి ప్రజ్వలింప జేసినాయి.

"బావా!"

మైమరపులో అన్న ఆ పిలుపు నాకే తీయగా విన్పించింది.

"సంధ్యా!"

బావ కంఠంలో ఎంత సౌకుమార్యం, సౌరభం దాగి ఉన్నవో నా హృదయం ఆ సమయంలో తనివిదీరా చవిచూచింది.

కొంచెం దూరంలో పూల మొక్కలు కదిలి నాయి. చాటునుంచి చంద్రం కన్పించాడు.

ఏదో తప్పుచేసిన వాళ్ళలా ఎడంగా జరిగి నించున్నాం.

కబుర్లలో కాలం సున్నితంగా కదిలిపోయింది.

తోటకు నీళ్ళు పడుతున్న తోటమాలి అన్నాడు—"అమ్మగారు పిలుస్తున్నారు"—అని.

ఆ పిలుపు ముగ్గురికీను. లోపలికి నడిచాం.

ఆ రాత్రి నిద్ర పట్టలేదు. బావ స్పృశించిన నేత్రాలు తృప్తిగా తడుముకొన్నాను. భుజాలు యింకా పులకరిస్తూనే ఉన్నాయి. నా అంత రంగంలో పాలవెల్లి పొంగి పొరలింది. హృదయం నిండా మోగడ తరగలు మార్దవంగా నాట్యం చేసినాయి.

మైమరచిపోయాను. వెన్నముద్దనై బావ కౌగిలిలో కరిగిపోయినట్లు ఆ మైమరపులోనే మధుర స్వప్నం కన్నాను.

రాత్రి ఆహ్లాదంగా గడిచిపోయింది. నా మనసులో మల్లెపూల పరీమళంలాగా విరిచి పోయింది.

సన్నజాజి మొగ్గలాగ పగలు కన్ను తెరిచింది. కిటికీలోనుంచి ముద్దబంతి తొంగి చూస్తూ ఉంది. కళ్ళు నులుముకొని స్పష్టంగా చూచాను. బంగారం ముద్ద.....బాల భానుడు...శుభో దయం....

నా జీవితానికే నవోదయం. ఆ భావన కలి గిందో లేదో పనిమనిషి లచ్చి పెట్టెల్లోన కున్నాడని. పడకమీదనే కూర్చున్నాను. అడుగుల సవ్వడి విన్పించింది. లచ్చి వచ్చింది.

"చిన్నమ్మగారూ, అమ్మగారికి సుస్తీ చేసిం దండి. జ్వరంతో ఒళ్ళు పెట్లిపోతూ ఉంది."

దానిలోని ఆత్రుత ఆ మాటల్లో ప్రస్ఫుటంగా ధ్వనించింది. తడబడుతూ లేచాను. అత్తయ్య పడక గదిలోకి వెళ్ళాను.

అత్తయ్య మంచంమీద పడుకొని ఉంది. రవి బావ, చంద్రం ప్రక్కనే కూర్చున్నారు.



"చంద్రం, డాక్టరును తీసుకురా!" బావ అన్నాడు.

చంద్రం లేచి వెళ్ళాడు.

అత్తయ్య నావైపు చూచింది. దగ్గరకు వెళ్ళాను.

"వెళ్ళి యింటి పనులు చూసుకోవే. మామూలు జ్వరమేగా? అదేం చేస్తుందిలే. రేపేపాటికి తగ్గిపోదూ?" అత్తయ్య నింపాదిగా అంది.

దిగాలుగా వెనక్కి తిరిగాను. వంటింట్లోకి వెళ్ళి కాఫీ కాచాను. కాఫీ గ్లాసులో పోసుకొని అత్తయ్య దగ్గరకువెళ్ళి అందించబోయాను. చేయి వణికింది. కాఫీ ఒలికిపోయింది. వేడి కాఫీ

చేతిమీద పడి భగ్నమంది. గ్లాసు జారవిడిచాను. క్రిందపడిన గ్లాసు ముక్కలు ముక్కలైంది. కాఫీ నేలమీద చిందరవరందరగా పాకిపోయింది.

"సంధ్యా, యిలా రామ్మా." అత్తయ్య పిలిచింది.

బావ కూర్చున్న ప్రక్కకు ఎదురుగా వెళ్ళాను. నా చేయి పట్టుకొని, నడుం చుట్టూ చేయివేసి నన్ను మంచంమీద కూర్చో బెట్టుకుంది అత్తయ్య. తల నిమురుతూ ఆప్యాయంగా అంది:

"పిచ్చి పిల్లా! అంత కంగారు దేనికే? ఒట్టి జ్వరమేగా?"

నాకు తెలియకుండా కళ్ళవెంట బొట బొటా నీళ్ళు కారినాయి. నాకు ఊహ తెలిశాక ఎందుకు ఏడ్వాలో తెలియని స్థితిలో ఏడవటం అదే తొలిసారి. పమిటె కొంగుతో కళ్ళు తుడిచి అత్తయ్య నా బుగ్గలు నిమిరింది.

బావ లచ్చిని పిలిచాడు. లచ్చి వచ్చి గాజు ముక్కలు ఎత్తివేసింది. డాక్టరు వచ్చాడు. నేను, బావ మంచంమీదనుంచి లేచాం. పరీక్ష చేశాడు. జ్వరం తీవ్రంగా ఉంది. ఇంజక్షను చేశాడు. ఏవో మందు లిచ్చాడు. వాడవలసిన విధానం చెప్పాడు. మళ్ళీ సాయంత్రం వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు.

కొంచెంసేపటికి అత్తయ్య మాగన్నుగా పడుకుంది.

ఆ రోజంతా అందరం అక్కడే ఉండిపోయాం.

అత్తయ్య మగతలోనే ఉంది.

కాలం తాబేలులాగా నడుస్తూ ఉంది.

పచ్చి మంచినీళ్ళయినా ముట్టుకోకుండా ముగ్గురం మూడు రోజులు అత్తయ్యకు పరిచర్యలు చేశాం. డాక్టరు వస్తున్నాడు. పోతున్నాడు. జ్వరం తీవ్రత తగ్గలేదు.

మందులకు, మనిషి బ్రతకటానికి సంబంధం లేదు. సృష్టికర్త ఎత్తుకుపోవాలనుకొన్న ప్రాణాన్ని ఏ డాక్టరూ నిలబెట్టలేడు.

మూడోనాడు సాయంత్రం అత్తయ్య కళ్ళు తెరిచింది. చుట్టూ చూచింది. దాహం అన్నట్లు నీరసంగా సైగ చేసింది. నీళ్ళు తెచ్చి బావ అత్తయ్య గొంతులో పోశాడు.

నా వైపు చూచింది. చేయి పుచ్చుకుంది. బావ చేయి అందుకోబోయింది. ఆమె అమృత హస్తాల్లో అమృతం ఇంకిపోయింది. ఒక్క దీర్ఘ నిశ్వాసంతో ఆమె చేతులు పట్టు తప్పినాయి. కనుకొలకులనుంచి నీటి బిందువులు జారి పడినాయి.

ఆ భయంకరమైన సన్నివేశం.... ఊహించుకొంటేనే కడుపు తరుక్కుపోతుంది.

ఆ విధంగా అత్తయ్య మాకు దూరమైంది. మా జీవన జ్యోతి మాకు గాకుండా పోయింది. అత్తయ్య తలపెట్టిన శుభకార్యం అంతటితో ఆగిపోయింది. ఆమె చావు మా అందరికీ మానని గాయంగా మారిపోయింది.

ఆమె లేని లోటు అంతటా లోపంగానే కనిపిస్తూ ఉంది.

# శిథిలశిఖరాలు

శ్మశానంలాగ మారిన ఇంట్లో ముగ్గురం మనుషులం జీవచ్ఛవాల్లాగా నిరాశతో బ్రతుకుతున్నాం. మానునుంచి వేరైన కొమ్మలకు ఎండిపోయి మండి, బూడిద కావటం కంటే గత్యంతరం లేదు.

లచ్చి నిండుకుండలాటిది. ఎవరికి ఏ సమయంలో ఏం కావాలో ఆమె సమకూర్చి పెడుతూ ఉంది.

అంతర్యంలో ఉండే ఆవేదన దేన్నీ పొందనీయదు. దాని అనురాగాన్ని ఎవరమూ అనుభవించలేకపోయాము.

అప్పటి మా బ్రతుకులు ఎలా ఉండేవో చెప్పటం శూన్యమైన నా హృదయానికి చేతగాదు.

దేనికీ ఆగని, దేనికోసమూ ఎదురుచూడని కాలం తిరిగిపోతూనే ఉంది.

రవి బావ రీసెర్చికి అప్లయి చేశాడు. నేను బి. ఎ. మొదటి సంవత్సరంలో చేరాలని బావే నిర్ణయించాడు. చంద్రం ఆ సంవత్సరమే బి. ఎస్ సి. ఫైనలియర్‌లోకి వచ్చాడు.

బావకు రీసెర్చి సీటు వచ్చింది. సిద్ధపడి వెళ్ళిపోతున్నాడు.

నాకు దుఃఖం ఆగింది కాదు. బావురుమని ఏడ్చి బావ పాదాలమీద పడ్డాను.

బావ అనురాగంతో లేవనెత్తాడు. ముఖం మీద పడుతున్న వెంట్రుకలు సవరించాడు.

"వెర్రి పిల్లా! మూడేళ్ళు ఎంతలో గడిచిపోతాయి! ఊరికే బెంగ పెట్టుకోకు. అప్పుడప్పుడూ ఉత్తరాలు రాస్తూ ఉండు." బావ ఊరడించాడు. జారుతున్న కన్నీటిని తుడిచాడు.

ఆ మాట లంటున్నప్పుడు బావ నేత్రాల్లో నిండిన కన్నీటికి నా గుండె తల్లడిల్లిపోయింది. ఎంత బాధనైనా అణచుకొని గంభీరంగా



ప్రశాంతత

చిత్రం—మవర్ష (మద్రాసు-20)

ఉండటం బావలోని ప్రత్యేకత.

"చంద్రం, జాగ్రత్తగా ఉండండి. ఇంటి బరువూ, బాధ్యతలూ ఇక నీమీద ఉన్నయి. నా అవసరం కలిగితే వెంటనే తెలియపరుచు. రెక్కలు గట్టుకొని వాలతాను." చెప్పవలసిన విషయాలన్నీ చెప్పాడు.

బావ బయలుదేరాడు.

అంత పెద్ద ఇంటిలోనూ ఇద్దరు మనుషులం బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నాం.

కాలం తెరల పొరల సంకలనం.

చరిత్రను గతం అనే పొరలచాటున మరుగు పరిచి, మనుషుల మనసుల్లో సంఘటనల అనుభూతిని మాత్రం మిగిల్చి, అప్పుడప్పుడూ లీలగా గుర్తుచేస్తూ ముందుకు గమిస్తూ ఉంటుంది.

అత్తయ్య మరణం మూలంగా ఆవరించిన దిగులు నీడలు క్రమంగా దూరమయిపోయినాయి. మామూలు బ్రతుకు బాటలో నడవటం మళ్లీ అలవాటయింది.

ఇంటిముందు పూల తోట విరక్తిగా నవ్వుతూంది. తోటలో దేవుడి గుడి నాకు అందని ఏదో అమర సందేశం ఇస్తూ ఉంది.

తోటమాలి పోసే నీటికి కూడా బ్రతకటానికి ఇష్టంలేని పూల మొక్కలు ఒక్కటొక్కటే ఎండిపోతున్నాయి.

ఒక మల్లె మొక్క, ఒక గులాబి గుబురు మాత్రం ఇంకా పూస్తూనే ఉన్నాయి.

ఒక సాయంత్రం తోటలోకి వెళ్ళాను.

మల్లెపూలు కోసుకొని, పమిటచెంగులో వేసుకొంటున్నాను. చంద్రం నేను పూలు కోస్తున్న చెట్టు దగ్గరికే వచ్చాడు. కొంచెంసేపు నించున్నాడు. నేనేమీ పట్టించుకోలేదు.

అతను కూడ కొన్ని పూలు తుంచాడు. చెంగులో వేయబోయాడు. నా కేం చేయాలో పాలుపోలేదు. పూలు చెంగులో వేశాడు.

నేను సహించలేకపోయాను. అంత చనువుగా నాదగ్గర అతనికి ఉండకూడదు అని తొలిసారిగా అనుకున్నాను. పూలన్నీ విసరివేసి, పక్కనే ఉన్న గులాబి దగ్గరకు వెళ్ళాను.

అతనూ వచ్చాడు. మెల్లగా పిలిచాడు.

"సంధ్యా!"

"ఏం?"

"కోపం వచ్చిందా?"

"ఎందుకు?"

కొన్ని క్షణాలు మౌనంగా ఉన్నాడు. నేను వెళ్ళబోయాను.

"సంధ్యా!" దీనంగా పిలిచాడు.

వెనక్కు తిరిగాను. అతను గులాబిపువ్వు మీద దృష్టినంతా కేంద్రీకరించి దాన్ని తుంచుకోవటం కోసం ముళ్లతో చెలగాట మాడుతున్నాడు.

"ఏమిటి చంద్రం?" సౌమ్యంగానే అడిగాను.

"నాకు నీ హృదయంలో ఎలాటి స్థానముంది?"

ఈ ప్రశ్న తన మనసులో అప్పటిదాకాదాగి ఉన్న ఆశా తీవ్రత సంతటిని వెళ్ళగక్కింది.

సరైన సమాధాన మీయాలనుకొన్నాను. నేను రవి బావ సొత్తు. చంద్రం, బావ తమ్ముడు. అతను అలాటి ప్రశ్న వేయటమే మహాపరాధం. నా మనసులో భావం వ్యక్తం కాకుండా చెప్పాను:

"భర్త తమ్మునికి ఉండే పవిత్రమైన స్థానం."

అతను ఆశ్చర్యపోయాడు. జవాబు సూటిగా ఉంది. అర్థం కాకపోవడానికి వీలులేదు.

రెండు క్షణాలు మౌనంగా దొర్లిపోయినాయి.

అప్పుడు అతని ముఖంలో కన్పిస్తున్న భావాలన్నీ స్ఫుటంగా పరిశీలించాను. అతని అంతర్యంలో జరుగుతున్న పోరాటానికి ప్రతిబింబం అతని ముఖం.

"క్షమించు, వదినా. నన్ను క్షమించు."

అతను బరువుగా వెళ్ళిపోయాడు.

నా కా క్షణంలో కలిగిన సంతృప్తి, ఆనందం యింకెన్నడూ కలుగలేదు. ప్రమాదం తప్పించుకొన్నాను.

సంవత్సరాంతం పరీక్షలు వ్రాశాను. చంద్రానికి కూడా యూనివర్సిటీ పరీక్షలు అయిపోవచ్చినాయి.

వసంతం ఉద్రేకం ఊట. ఆవేశం ఆయువు పట్టు.

కాలంలో వెచ్చదనం ముదిరిపోతూ ఉంది.

చెట్ల చిగుళ్ళు, కోయిల పాటలు, పూల మొగ్గలు, మనసులో ఆశలు మోసులెత్తించి, శీలానికి ఉరితాళ్ళు తగిలించే కాలం గాలాలు.

రాత్రి మత్తుగా జోగుతూ వచ్చింది. మనసును ఆవరించింది. నిద్ర పట్టటం లేదు. పడకమీద దొర్లాను. కిటికీలోంచి చంద్రుడు సుధాంశులు చిమ్ముతున్నాడు. కళ్ళల్లో తన్మయత్వం కొట్టవచ్చింది. కిటికీ దగ్గరకు వెళ్ళాను. లోకంమీద కురుస్తున్న అమృత కిరణాలు నా లోలోన ఏదో ఆరాటాన్ని పెంచుతూ ఉన్నాయి.

మంచంమీద వాలాను. నే నేమై ఉన్నానో మరిచిపోయాను. నాలో కోరికలు కోటి గొంతులతో గగ్గోలు పడుతున్నాయి.

ఎంతకాలం గడిచిందో...

కిటికీలోంచి చంద్రుడు కన్పించటంలేదు. తెల్లని వెలుగు మాత్రం చల్లగా ప్రసారమవుతూ ఉంది.

అర్ధ రాత్రి కావచ్చు.

గది తలుపుల దగ్గర శబ్దమైంది. లేచాను. మెల్లగా తలుపులు తీశాను. ఎదురుగా చంద్రం. ఆవేళప్పుడు ఎందుకు వచ్చాడో అన్న ప్రశ్న ఉదయించలేదు. కారణం తెలియదు. లోపలికి వచ్చాడు.

"ఏం సంధ్యా, యింకా నిద్రపోలేదా?" అర్థం లేని ప్రశ్న.

బదులు చెప్పలేదు. వెళ్ళమని చెప్పలేక పోయాను. అయోమయమైన ఆ పరిస్థితిని ఎలా చెప్పాలో తెలియదు. ఆలోచించుకొనే అవకాశం లేదు. కాదు. ఆ అవకాశానికి చంద్రం అవకాశమీయలేదు.

సన్నావరించిన మైకం తొలగిపోయింది. చంద్రం లేడు. వెళ్ళిపోయాడు.

క్రూరమైన అపరాధంలో ఒళ్ళు తెలియని ఆనందం.

మిగిలిన రాత్రి..

అంతర్యం బాధల బోను. కుమిలి కుమిలి ఏడ్చాను.

నా మనస్సాక్షి గుండెను పిండి మలినపు నెత్తుటిని నరనరాలకూ పంపుతూ ఉంది.

నా పాపానికి ప్రాయశ్చిత్తం లేదు. నరకబాధ నాకు చాలదు. నా దేహాని ముక్కలు ముక్కలుగా తరిగి కంటికి కన్పించకుండా భస్మం చేయాలి.

తరుణోపాయం ఏమిటి? ప్రాణం పోయినా ఆత్మకు శాంతి ఉండదు. నా తప్పుకు శిక్ష జీవితాంతం ఆవేదనలతో అణగారిపోవటమే.

సిగ్గులేని రాత్రి సిగ్గుతో మగ్గిపోయింది.

రవి ఉదయించాడు. కళ్ళు మూసుకున్నాను.

అచ్చి వచ్చింది. చంద్రాన్ని పిలవమన్నాను. అతను వచ్చాడు. ఆమె వెళ్ళిపోయింది. నేను అతని దగ్గరకు వెళ్ళాను.

అతని చేయి పట్టుకున్నాను. తల వంచుకొన్నాడు. మంచం దగ్గరకు తీసుకుపోయి కూర్చోబెట్టాను. నేను తన సరసనే కూర్చున్నాను.

నా చేతితో అతని తలఎత్తి సూటిగా చూస్తూ అడిగాను.

"ఇప్పుడేం చేద్దాం?"

అంతర్యంలో ఆందోళనకు ఆకారంలేని రూపం ఈ ప్రశ్న.

తప్పు కప్పిపుచ్చుకొందామన్న చెడుతలంపు లేదు. కాని తప్పు తప్పుకాకుండా చేసుకోవాలి. మార్గం కళ్ళముందు సరళంగా ఉంది.

ప్రశ్నకు జవాబు లేదు. కదలికలేని శరీరాన్ని కదిపాను.

ఒకరి సొత్తు దోచుకొన్న ద్రోహి, ఒకరికి సమర్పించుకొన్న మనసు మరిచిపోయి మరొకరికి శరీరం అర్పించడానికి యిచ్ఛగించిన—కామానికి భర్త. దాచవలసిన అవసరంలేదు.

"చంద్రం, వెంటనే మనం పెళ్ళి చేసుకోవాలి." తెగించి చెప్పాను.

"సంధ్యా!" అది ఒక పిచ్చి కేక. భావం గోచరించలేదు. వలవలా ఏడ్చాడు. ఉద్దేశ్యం తెలియదు. అతని కన్నీరు నేను తుడిశాను. భుజాలు పట్టుకొని లేపాను. అతను నా భర్త!

"వెళ్ళు. వెంటనే ఏర్పాట్లు చేయి."

చేతనమైన శిలను బలంగా త్రోశాను. దొర్లిపోయింది.

చంద్రానికీ, సంధ్యకూ పెళ్ళి.

ఎవరిని పిలవాలి? ఏ ముఖం పెట్టుకొని ఎవరికైనా పెళ్ళి పిలుపు పంపాలి?

అవి నీతికి దోసిలొగ్గాం. నీతికోసం ప్రాకులాడుతున్నాం. మమ్మల్ని ఆశీర్వదించండని ఎవరిని ఆహ్వానించాలి?

పాపం, పుణ్యం భగవంతుడే నిర్ణయించాలి.

ఇంటిముందు, అత్తయ్య చావుతో పాడుపడిపోయిన, గుడి గోడల మధ్య గంభీరంగా ఉండి, ఎన్నో పుణ్య కార్యాలకు, శుభప్రదమైన పనులకు ప్రత్యక్ష సాక్షిగా అనాదిగా పని చేస్తున్న భగవంతుని సన్నిధిలో—కామాంధకారం ఏకాంతంగా మమ్మల్ని పవిత్ర బంధంతో ఏకం చేసింది.

ఇది పీడకల కాదు.

జరిగే సంఘటనేనా అని సంశయించవలసిన అవసరంలేదు. ఇప్పుడు తలచుకొంటే నిజంగా అసంభవమే అనిపించినా, నా జీవితంలో సంభవించింది కాబట్టి అసంభవం కావటానికి కూడా వీలులేనిదైంది.

రవి బావకు తెలియచేసేపాటి సాహసం మాలో ఎవరికీ లేకపోయింది.

తెలతెలవారుతూ ఉంది. అచ్చి తలుపు తట్టింది. నేనే తలుపులు తీశాను. మంచం మీద చంద్రం పడుకున్నాడు.

దాని ముఖం మాడిపోయింది. మార్పు తేటగా కనపడింది. మెడలో మంగళసూత్రం చూపించాను. నివ్వెరపడిపోయింది.


"చిన్నమ్మగారూ!" ఆ సంబోధనలో ఊహలకందని భావాల సంఘర్షణ ఉంది.

అడుగులో అడుగువేస్తూ గది బయటకు పడిచిన దానివెంట వెళ్ళాను. విషయం చెప్పాను.



వేణుగానవినోది (బేలూరు)

ఫోటో — తె. సీతారామన్ (తిరుప్పూర్)



భక్తుడు ఫోటో—ఎల్. ఆర్. గ్రోవర్ (రొహతక్)

## శిథిలశిఖరాలు

ఏమనాలో నోరురాని ఆ అమాయిక మూగ నోముతో కదలిపోయింది.

బారెడు ప్రొద్దెక్కింది.

తోటమాలి వచ్చాడు. పళ్ళు తోముకొంటున్న చంద్రాన్ని నానా మాటలూ అన్నాడు. వింటున్న నేను పళ్లెత్తుమాట బదులు పలుకలేకపోయాను. చంద్రం నిశ్శబ్దంగా స్నానాల గదివైపు పోయాడు.

తోటమాలి తుపుక్కున ఉమ్మేశాడు. నావైపు చురచురా చూశాడు. చరచరా వెలుపలికి వెళ్ళిపోయాడు. ఆ తరువాత లచ్చి, తోటమాలి పనిలోకి రాలేదు.

ఎవ రేమనుకొన్నా జరగవలసిన దేదో జరిగిపోయింది.

దాదాపు నెల రోజులు భారంగా కదిలిపోయినాయి.

బావ వస్తున్నాడు. తనకు కాబోయే భార్యగా కాక, తమ్ముడు భార్యగా ఎదురుపడాలి.

ఏనాడో లజ్జను పరిత్యజించాను. కాని ఎన్నడూలేని పిరికితనం పొడసూపుతూ ఉంది. పాప పంకిలం గూడుకట్టుకొన్న ఈ ముఖం బావకు చూపలేను.

గత్యంతరం లేదు.

తనకోసం పెరిగి, తనకోసం రూపు సంతరించుకొన్న ఈ అభాగ్యురాలు నేటికి పరాయిదానిగా తనకు ప్రత్యక్షం కావాలి.

చంద్రం ఇంట్లో లేడు. మూడు రోజులైంది, స్నేహితునికి జబ్బు చేసిందని వెళ్ళి. ఈవేళ సాయంత్రానికి కాని రాడు.

లచ్చి వాళ్ళ ఇంటికి వెళ్ళాను. దాని కొడుకు పక్కమీద పడుకొని ఉన్నాడు. లచ్చి పక్కనే కూర్చొని గుడ్డ తడిపి నొసటిమీద అద్దుతూ ఉంది.

బావ వస్తున్నాడని చెప్పాను. దాని ఆనందానికి అవధులు లేకపోయినయి. బిడ్డను చూస్తూ ఉండమని భర్తను కేకవేసి చెప్పింది. ఒక్క బిగువున మా ఇంటికి పరుగుతీసింది.

ఇంటి పనులన్నీ చక చకా చేసింది. వంట ముగించింది.

నేను నిర్లిప్తంగా కూర్చున్నాను.

బయట జట్కా ఆగిన చప్పుడయింది. ఎదురు వెళ్దామనుకొని వాకిలిదాకా నడిచాను. కాలు కదపలేకపోయాను. బావ బండి దిగాడు. చిరునవ్వుతో ముందుకు వచ్చాడు.

ఎదురుగా నిలువలేకపోయాను. వేగంగా లోపలికి పరుగెత్తాను. మేడమీది నా గదిలోకి వేగంగా వెళ్ళి, గడియపెట్టి, మంచంమీద కూలిపోయాను.

(సశేషం)

# శిథిల శిఖరాలు

(క్రిందటి సంచిక తరువాయి)

అమ్మ చచ్చిపోయాక ఏడాదికి మళ్ళీ మా ఇంటి గడపలో కాలు మోపాను. తన జీవితం సర్వస్వం ధారపోసి నన్ను మనిషిగా పొందు పరచిన తల్లిలేని లోటు ఎవరూ తీర్చలేరు.

ఈ విధమైన తలంపు గుండెను క్రుంగ దీస్తూంది. "నాకు మిగిలిందల్లా—అమ్మ తనకు మారుగా నాకు ప్రసాదించిన—సంధ్య.

తల్లి ప్రేమకు నోచుకోని నేను నాకు కాబోయే భార్యగా ఆమె నిర్ణయించిన సంధ్యలో ఆమె అందించే ఆదరణ,ఆప్యాయత అనుభవించా లన్న ఆశతోనే బ్రతుకు సాగిస్తున్నాను.

ఆ నిరీక్షణే నా బాధ లన్నిటినీ కరిగించి వేసింది. నా దిగులు రూపుమాపింది.

నా కోరిక, నా ఆశ, నా ప్రాణం, నా సర్వస్వం సంధ్యను తనివిదీరా హృదయానికి అదుముకోవాలన్న అంతులేని ఆరాటంతో తిరిగి ఇంటి ముఖం పట్టాను.

నా నిరీక్షణ నిలువునా మరగిపోయింది.

ఎదురు వచ్చిన సంధ్య ముఖమన్నా చూప కుండా, వెనుదిరిగి వెళ్ళిపోయింది. ఆమె తీరు ఏదో అశుభాన్ని సూచిస్తూనే ఉంది.

కాళ్ళు బరువుగా కదిలిపోయినాయి.

లచ్చి లోపలనుంచి వస్తూ ఉంది. శిలా ప్రతి మను ఎవరో నెట్టుకొని వస్తున్నట్టు ఒక్క బిగు వున వచ్చి కాళ్ళమీద పడింది.

"చిన బాబుగారూ!" ఆవురుమనిపించిన ఆ కేకలో బాధల శోతులు జాలిగా పలికినాయి.

"లే, లచ్చీ! ఏమి టిదంతా? ఏం జరిగింది? చంద్రం కనిపించ డేం? సంధ్య ఎందు కలా వెళ్ళిపోయింది? " వెంటనే జవాబు అందుకోవా లన్న ఆత్రుత వేయి ప్రశ్నలయినా ఆ విధంగానే వేస్తూ ఉండిపోవటానికే సిద్ధపడింది.

లచ్చి లేచింది. నాముందు నెమ్మదిగా నడువ సాగింది. ఆమెను అనుసరించాను. పైకి తీసుకు వెళ్ళింది. చంద్రం గదిలోకి నడిచింది.

గదిలో టేబుల్ మీద రేడియో. రేడియో మీద.....

నా కళ్ళు నన్ను మోసంచేయలేవు. నాగుండె పిండి, నెత్తురు చిమ్ముతూ ఎదురుగా కన్పించింది- సంధ్య, చంద్రం కలిసి తీయించుకున్న ఫోటో.

ఫోటోలో ఉన్నవాళ్ళ మెడలో దండలు వెక్కిరించి హేళనచేస్తూ ఉన్నాయి.

తల్లి చావుతో పొందాలనుకొన్న దాన్ని పొంద లేకపోయిన ఈ అభాగ్యుడు ఇంత విపరీతమైన మార్పు ఎప్పుడూ ఎదురు చూడలేదు.

"సంధ్యా!" పిచ్చిగా అరచాను. నాకేక అంత పెద్దమేడలోనూ ఒంటరిగా సంచరించి మళ్ళీ మళ్ళీ వినిపించింది.

ప్రక్కగదిలోంచి వెక్కివెక్కి ఏడుస్తున్న స్వరం మనసుకు కంటగింపుగా వినబడుతూ ఉంది.

కదలలేకపోయాను. నిలబడే ఓపిక నన్ను

## జరిగిన కథ

*రవి రీసెర్చి ముగించుకొని తిరిగి వచ్చిన తరువాత సంధ్యను వివాహ మాడాలనుకొన్నాడు. ఈలోగా చంద్రం, సంధ్యల వివాహమైంది. ఆ సంగతి తెలియని రవి తిరిగి వచ్చాడు.*

గిల్లింది. ఆలోచన మొద్దుబారిపోయింది. అవయవాలు స్తంభించి పోయినవి. నిలుచున్న చోట నే కూలబడ్డాను.

లచ్చి సన్నని ఏడుపు మెదడుకు గుచ్చుకొంటూ ఉంది. తేరిపార జూచాను. లచ్చి చెక్కిళ్ళ మీదనుంచి ధారాపాతంగా ఆమె పమిటను తడుపు తున్న కన్నీటి వెల్లువ ఆమె ఆవేదనసంతటిని కరిగించి ప్రత్యక్షం చేస్తూ ఉంది.

నాకు చీమకుట్టినా సహించలేని లచ్చి, అమ్మ ఉన్నప్పుడు కూడా కొన్ని విషయాల్లో అమ్మకంటే వాత్సల్యంగా చూచే లచ్చి—నేనేదో పోగొట్టుకున్నానని నాకోసం కుమిలి కుమిలి ఏడుస్తూ ఉంది.

నా బాధకూ, నా ఆనందానికీ నేనే కారణం. నేను తప్ప ఈ ప్రపంచంలో నా కింకెవ్వరూ లేరు. ఎవ్వరూలేని, ఎవరికీ ఏమీకాని నా కోసం పరితపించపోయేందుకు తల్లికి మారుగా, ఆమె ఛాయగా ఒక్క లచ్చిమాత్రం ఉంది.

నేను ఏమయిపోయినా, నాకు ఏం సంభవిం నా, దానిమూలంగా ఎవరూ బాధ పడకూడదు. నేను అమ్మనుంచి నేర్చుకొన్న పాఠం ఇది.

జరిగిన ఈ అన్యాయానికి నేను కుమిలి పోవటం సహజమే. కాని అయిపోయినదానికి విచారిస్తూ కూర్చుంటే బాధ అధికమవుతుందే తప్ప ఆరిపోదు.

నాకు సంభవించిన ఘోరమైన ఈపరిస్థితికి కరిగి కన్నీరుకార్చేటంత జలహీనమైంది కాదు నా హృదయం.

నిబ్బరంగానే ఉండాలి.

కూర్చున్నచోటునుంచి లేచాను. విశ్వలంగా నించున్న లచ్చి నడిగాను: "చంద్రం ఎక్కడికి వెళ్ళాడు?"

"స్నేహితునికి జబ్బుగా ఉందని పక్కఊరు వెళ్ళాడట."

"ఎప్పుడొస్తాడు?"

"ఈ రోజు సాయంత్రానికి."

"సరే.నువ్వెళ్ళి పనులు చూచుకో."

లచ్చి నెమ్మదిగా వెళ్ళిపోయింది. కొన్ని క్షణాలు చేదుగా కళ్ళముందు కదిలినాయి. నా గదికి వెళ్ళాను.

లచ్చి మంచంవేసి, దుప్పటి పరుస్తూ ఉంది.

మంచంమీద కూర్చున్నాను. కొంచెం సేపటికి కాఫీ ఫలహారం తెచ్చింది లచ్చి. కాఫీ తాగాను. తెచ్చిన వస్తువులు తిరిగి తీసుకొని ఆమె వెళ్ళిపోయింది.

మంచంమీద పడుకున్నాను.

మనసులో ప్రశ్నల పరంపరలు. నేను చెప్పు కొనే సమాధానాలకు నాకే సమన్వయం కుదరటం లేదు. అంతర్యం గందరగోళమయింది.

పడకమీద దొర్లాను. ముళ్ల మీద దొర్లినట్లుంది.

లేచి కూర్చున్నాను.

"లచ్చీ" కేకవేశాను. నేను లచ్చిని పిలువ లేదు. నాలో మారుమూలాలలో ములుకుల్లా పొడుస్తున్న ప్రశ్నలు ఏకకంఠంతో ఆమెను పిలిచి నయి.

లచ్చి వచ్చింది.

"కూర్చో!" అన్నాను.

నేలమీద కూర్చుంది.

"సంధ్య,చంద్రంఎప్పుడు పెళ్లిచేసుకున్నారు?"

"నెల కావస్తూంది బాబూ."

ఆ తరువాత ఏమడగాలో స్ఫురించలేదు. అడగటానికి చాల ఉన్నాయి. పెళ్లికి దారితీసిన పరిస్థితులు, సంధ్య అంగీకరించడానికి ఒత్తిడి చేసిన సంఘటనలు, నాకోసం ఉన్న సంధ్యను పెళ్లి చేసుకోవాలన్న చంద్రం వాంఛకు బలవంతం చేసిన అవకాశాలు— ఒకటేమిటి?

కాని అడిగే దెలా? సంధ్య...నిన్న మొన్నటి వరకూ నేను తప్ప వేరే లోకమే లేదనుకొన్న నా సంధ్య...ఇంత తెగింపు ఎలా చేయగలిగింది? అని అడిగేపాటి సిగ్గులేనితనం నాకు పట్టుబడ లేదు. అయినా నా అభీష్టానికి వ్యతిరేకంగా విషయాలు తెలుసుకోవాలన్న కుతూహలం అభ్యంతరాలన్నింటిని నెట్టివేసి సూటిగా అడిగింది.

"పెళ్లి ఎలా జరిగింది?"

"చిన్నబాబుగారూ! నన్ను క్షమించండి. పెళ్లి ఎప్పుడు, ఏవిధంగా ఎక్కడ జరిగిందీ నాకు తెలియదు. అమ్మాయిగారి మెళ్లో తాళి బొట్టుతాడు అన్నీ చెప్పింది. అంతవరకే నాకు తెలుసు."

లచ్చి లేచి నించుంది. ఏమీ చెప్పక, ఏవిధంగా చెప్పాలో అర్థంకాక లచ్చి వెళ్లిపోవ టానికే లేచి నించుంది. వెళ్లమన్నట్లు సైగ

ఆర్. రత్నా జోసెఫ్

THE INDIAN OVERSEAS BANK LIMITED, MADRAS

IOB

సుస్థాపితమై, అభ్యున్నతపథంలో నడుస్తున్న బ్యాంకులు మాత్రమే ఇవ్వగల సర్వీసును అందుకు సర్వవిధాలా యోగ్యమైవున్న ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ తన ఖాతాదారులకు ఇవ్వగలుగుతున్నది. కరెంట్, సేవింగ్స్ ఎకౌంట్స్ — రికరింగ్ డిపాజిట్‌లు — కాల్, షార్ట్ అండ్ ఫిక్సెడ్ డిపాజిట్‌లు — స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ — ట్రావెలర్స్ చెక్‌లు — గిఫ్ట్ చెక్‌లు సేఫ్ డిపాజిట్ లాకర్స్ — పర్సనల్ లోన్స్ — విదేశ వ్యాపారం గురించి నిపుణుల సలహాలు — మార్కెట్ సమాచారం — ఈ అన్నిరకాల సర్వీసును ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ ఇవ్వగలదు.

*మీ సమీపంలోనున్న ఐ.ఓ.బి. బ్రాంచికి ఒకసారి మీరెందుకు వెళ్ళరాదు?*

## ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: మద్రాసు

M. Ct. ముత్తయ్య, ఛెయిర్మన్ S. R. V. అరసు, జనరల్ మేనేజర్

మద్రాసు నగరంలో బ్రాంచీలు:

అడయార్
77, సెకండ్ మెయిన్ రోడ్, గాంధినగర్

అమింజికరై
122, పూనమల్లి హైరోడ్

ఎస్‌ప్లనేడ్
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్

మౌంట్ రోడ్
167, మౌంట్ రోడ్,
క్రిసెంట్ ఇన్సూరెన్స్ కంపెనీ బిల్డింగ్

మైలాపూర్
2/93 రాయపేట హై రోడ్

పురశవాకమ్
38, పురశవాకమ్ హైరోడ్

షావుకార్‌పేట
213, నేతాజి సుభాస్‌చంద్ర బోస్ రోడ్, చైనా బజార్

తాంబరం (వెస్ట్)
4-ఇ, ముత్తులింగ రెడ్డి స్ట్రీట్

త్యాగరాయనగర్
89, పాండీ బజార్

ట్రిప్లికేన్
578, పైక్రాఫ్ట్స్ రోడ్

ఇండియాలోని అన్ని ముఖ్య ప్రాంతాలలోను, ఆగ్నేయ ఆసియాలోను కూడా బ్రాంచీలు కలవు.

IOB-15 SA

## శిథిల శిఖరాలు

చేశాను. ఆమె గది వదలిపెట్టింది.

సంధ్య పెళ్లయింది.

అమ్మ చావు సంధ్యకూ, చంద్రానికీ పెళ్లి చేసింది. నన్ను ఏకాకిని చేసింది.

సంధ్యను అపార్థం చేసుకోవటం ఆత్మవంచన చేసుకోవటం.

ఆమె నన్ను మోసం చేయలేదు. అన్యాయం చేయదు. ఏదో బలవత్తరమైన కారణం వాళ్లను ఐక్యం చేసింది.

ఆమె నాకోసం ఏమేమో చేయాలని నేనెన్నడూ కోరలేదు. కాని ఆమెకోసం నా ప్రాణమైనా ధారపోయటానికి వెనకాడలేను.

చంద్రాన్ని పెళ్లి చేసుకొంటానని ఆమె మాటమాత్రం అని ఉంటే మనస్ఫూర్తిగా ఆ పెళ్లి నా చేతుల మీదుగా జరిపించేవాణ్ణి.

నన్ను గురించి ఆలోచించుకోకుండా ఆమె కోసం ఏమైనా చేసేవాణ్ణి. ఇది నా త్యాగ బుద్ధివలన కాదు. అమ్మకు సంధ్య రెండో ప్రాణం. అమ్మ లేని లోటు సంధ్యకు నేనుగా తీర్చవలసిన బాధ్యత నాకు ఉంది.

నన్ను సంధ్య అమాంతం అర్థం చేసుకోలేక పోయింది. దానికి ఆమె మానసికదౌర్బల్యమే కారణం కావచ్చు.

ఎవరికీ తెలియకుండా అభ్యాగతుల మాదిరిగా నా తమ్ముడూ, మరదలూ పెళ్లి చేసుకోవటం నన్ను అవమానించటమే.

మనసు మారు మూలల్లో జరిగే ఒక రకమైన సంఘర్షణ ఇది.

సంధ్య నాకు ద్రోహం చేసింది.

ఏమీలేని చంద్రానికి అన్నీ సమకూర్చిపెట్టి సొంత తమ్మునికన్నా మిన్నగా చూసుకొన్నాను.

నా ప్రేమ, నా ఆదరణ తిరిగి నన్నే చిత్రహింసల పాలు చేసాయి.

ఇప్పటి నా పరిస్థితి, ఇంతటి దుర్భరమైన క్షోభ నా శత్రువుకు సంభవించినా ఓర్చుకోలేను. కాని నేనే అట్టి స్థితిలో తన్నుకులాడవలసి వచ్చింది. నా అంతర్యంలో సూదిమొనలు గుచ్చుకొంటున్నట్లు క్షణక్షణానికి దుస్సహమైన పోటు పుడుతూ ఉంది.

వాళ్లను... వాళ్లను ఏం చేసినా పాపం లేదు. వాళ్ల పాపానికి ప్రాయశ్చిత్తం లేదు.

ఏం చేయాలి? ఏం చేస్తే నా ఆవేదన చల్లారుతుంది? నా ఆత్మకు శాంతి చేకూరుతుంది?

కత్తి పదునులాంటి ఆలోచన మెదడును రెండు భాగాలుగా చేసింది.

రెంటికీ మధ్య తీవ్రమైన పోరాటం నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉంది.

జరిగిపోయింది...నాకై నేను ఏమీ చేయకుండానే, ఆ అవసరం లేకుండానే సమస్తం జరిగిపోయింది.

ఇద్దరూ మనస్ఫూర్తిగా పెళ్లి చేసుకోవాలని చేసుకొంటే—అంతకంటే నాకు కావలసిందేమీ లేదు. వాళ్ల జీవితం ఆనందధామం కావాలని ఆశీస్సు పలుకుతాను.

పరిస్థితులకు లొంగిపోయి, పతనమైపోతున్నామే అన్న విచక్షణను మరిచిపోయి, ఒకరికి, ఒక ఆత్మీయునికి ద్రోహం చేస్తున్నామేమో అన్న బుద్ధి సునిశితత్వం కోలుపోయి, క్షణికోద్రేకాలకు లోబడి, పెళ్లి చేసుకొని ఉంటే—అది వాళ్లకై వాళ్లు చేజేతులా చేసుకొన్న పాపం.

పాపం చేశామే అన్న మనస్సాక్షి అనుక్షణం వేధిస్తూ ఉంటే, జీర్ణించి శిథిలమైపోయే జీవితాల్లో వాళ్లు పొందే ఆవేదన కంటే వాళ్లకు ఎవరూ ఏ ఘోరమైన శిక్షా విధించవలసిన అవసరం లేదు.

ఆమె సుఖం ఏమిటో ఆమె నిర్ణయించుకోగలదు.

అతని ఆనందం ఏమిటో అతనే నిర్ణయించుకోగలడు.

ఈ విధంగా సుఖపడుతున్నానని ఆమె హృదయపూర్వకంగా నమ్మితే—ఆమె సుఖమే నా సుఖం కాబట్టి—ఆమెను ఆశీర్వదిస్తాను. పది కాలాలపాటు భర్తతో పచ్చపచ్చగా కాపురం చేయాలని దీవిస్తాను.

మనసు తేలికపడింది. గుండె కుదుటబడింది.

సంధ్య గది దగ్గరకు వెళ్లాను. తలుపు తట్టాను. గడియ విడివడింది. సంధ్య కనిపించింది. స్థాణువులా నిలబడింది.

లోపలికి వెళ్లాను. కుర్చీమీద కూర్చున్నాను. ఆమెను కూర్చోమన్నాను. క్రింద కూర్చుంది. ఆమెవైపే మాటిగా చూస్తున్నాను.

ఆమె తల ఎత్తింది. నావైపు చూడలేకపోయింది. బరువుగా తల దించుకుంది.

అంతటి నైరాశ్యం, దిగులు ఎప్పుడూ ఆమెలో నేను చూడలేదు. పమిట చెంగుతో కళ్లు ఒత్తుకుంది. దీనంగా నావైపు చూచింది. బిగ్గరగా ఏడ్చింది. నా పాదాల మీద తల బాదుకుంది.

"బావా, ఈ నీచురాల్ని మన్నిస్తావా? ఇంతటి ఘాతుకానికి పూనుకొన్న ఈ మోసగత్తెను క్షమించగలవా?" రుద్ధమైన కంఠంతో పిచ్చిగా మాట్లాడుతూ ఉంది.

క్రిందకువంగి లాలనగా ఆమె గడ్డంపట్టుకొని ముఖం లేవనెత్తాను. వెర్రిగా నా కళ్లలోకి చూచింది. నేను ఏమీ మాట్లాడలేకపోయాను.

"బావా, నీకు తీరని ద్రోహం చేశాను. నిపురుగప్పిన నిప్పు లాగా ప్రవర్తించాను. నాలో నేనే కమిలి కమిలి బూడిద రేణువులుగా మారి కంటికి కనిపించకుండా దూర తీరాలకు గాలిలో కొట్టుకుపోవాలనుంది. నా అపరాధానికి శిక్ష ఎంత తొందరలో వస్తే నా ఆత్మకు అంత ప్రశాంతి చిక్కుతుంది. నన్ను గురించి నువ్వేమన్నా అనుకోవచ్చు. కాని ఒక్కటి మాత్రం నిజం, బావా. నిజంగా నిజం. చంద్రాన్ని నేను ప్రేమించలేదు. మనస్ఫూర్తిగా పెళ్లి చేసుకోలేదు. బూటకం చెబుతున్నానని అపార్థం చేసుకోవద్దు. కాని...కాని చంద్రం యిప్పుడు... కాదు.. చంద్రానికి నేనిప్పుడు భార్యను. నన్నింకేమీ అడక్కు బావా!"

సంధ్య నా కాళ్లకు పెనవేసుకు పోయింది. ఆమె కన్నీటితో నా పాదాలు కడిగింది. ఎన్నడూ కంట తడిపెట్టని నేను కన్నీరు కార్చాను. నా కన్నీళ్లు ఆమె తలను అభిషేకించినాయి.

కుర్చీమీదనుంచి లేచాను. ఆమెను లేపాను. కన్నీటి జాలు తుడిచాను. ఆమె తలను గుండెకు హత్తుకున్నాను. పసిపిల్లలాగా నా గుండెలో తల దాచుకొని ఆమె ఆవేదనంతా కన్నీటి ప్రవాహంలో కరిగిపోయేలా ఏడ్చింది.

"పిచ్చిపిల్లా! ఏమిటీ మాటలు. నువ్వేం తప్పు చేయలేదు. వూరికే వెర్రి ఆలోచనలతో సతమతమయిపోయి ఏమేమో మాట్లాడావు. నీ మాటలన్నీ నీ అమాయికత్వాన్ని వెలికి తీసినయి. ఊరుకో. ఈ యింటికి ఒక్కగా నొక్క ఆడపిల్లవు. కన్నీరు పెట్టకూడదు. నీ యిష్టం ఏదో దానికి ఎప్పుడూ నా అండ ఉంటుందమ్మా. నీ సుఖం తప్ప నా కింకేమీ అక్కర్లేదు."

నా కళ్లలో ఆనందం నీళ్లు నింపింది.

సంధ్య ఏమో చెప్పాలనుకుంది. నోరు మెదప బోయింది. ఏమీ చెప్పలేకపోయింది.

"నిశ్చింతగా ఉండు సంధ్యా! నువ్వు, నీ భర్త నిరంతరం అన్యోన్యంగా జీవించండి. అంతకంటే నేను చెప్పగలిగింది ఏమీలేదు."

ఆమె బదులు పలుకలేదు. ఇక ఆమె సమక్షంలో ఉండలేకపోయాను. వెలుపలికి వచ్చాను.

పొద్దు తూలిపోయింది. లచ్చి అన్నం వడ్డించి పిలిచింది. నా యింటిలో తోడు లేకుండా అన్నం తినటం అదే తొలిసారి. బహుశా తుది సారికూడా నేమో?

అన్నం దగ్గరకు వెళ్లాను. ఒక ముద్ద నోటిలో పెట్టుకొన్నాను. సహించలేదు. ప్లేటులో చేయికడిగి లేచాను.

నా గది చేరాను. అలసిపోయిన మనసు సేద తీర్చుకోవాలని ఆశ పడుతూ ఉంది. మంచం మీద వాలాను.


మానవ హృదయ సంవేదనకు అర్థం లేదు. ఒకమాత్రాన కుదుటబడదు. ఒక విధాన తృప్తి పడదు. ఉవ్వెత్తున ఎగిరిపడే ఆవేదన కెరటాలను అదుపులో పెట్టగల సామర్థ్యం నాలో లేకపోయింది. నా మనస్సాక్షికి వ్యతిరేకంగా హృదయం అగాధంలో విశృంఖలంగా ఎగిరిపడే కెరటాల హోరు నా అంతర్యంలో నిప్పుల కుంపటి రగిలిస్తూ ఉంది.

ఒక విచిత్రమైన భావన...

ప్రపంచంలో నా యింటిని మించిన నరకం నాకింకొకటి లేదు.

ఐచ్ఛికంగా నరకంలో జొరబడలేను.

తిరిగి ఎన్నడూ నా గడప నేను తొక్క



పరాయత్త చిత్తం

చిత్రం — ఎమ్. శంకరరావు (అనకాపల్లి)

టానికి నోచుకోలేని పరిస్థితి.

ఒక క్రీనీడ.

నాలో సగం భాగం, నన్ను పరిపూర్ణం చేయవలసిన నా సంధ్య నాకు గాకుండాపోయింది. నా నిరీక్షణ అంతా ఆమె. ఆమెలేనినాడు నా యీ జీవితానికి అర్థంలేదు. బ్రతుకులో ఇక పొంద వలసినదంటూ ఏమీలేదు. దేన్నీ పొందాలన్న కోరిక లేదు. బ్రతికి సాధించగలిగింది ఏమీ లేనప్పుడు ఎప్పుడు చచ్చిపోయినా ఎవరికీ నష్టం లేదు.

ఈ జన్మకు ఏదైనా నేను పొందాలనుకొంటే అది మరణం.

ఒక అవ్యక్తమైన ఆవేదన, అనుభూతి.

తప్పు చేసినవాడు తలెత్తుకు తిరగలేడు. ఎవరికి ద్రోహంచేశాడో ఆ మనిషిని ప్రత్యక్షంగా చూస్తున్నప్పుడు ద్రోహం చేసిన మనిషి చిత్రవధ పొందుతాడు. అనాలోచితంగా నా తమ్ముడు నాకు ద్రోహం చేశాడు. వాడి బాధకు హేతువుగా నిలిచిపోలేను.

ఈ జన్మలో యింటిముఖం పెట్టటానికి వీలులేని కారణాల తోరణాలు.

వాళ్ల హృదయాల్లో మానిపోతున్న గాయాలు రేపేది నా సమక్షం ఒక్కటే. నేను లేకపోవటం ఊహించుకొంటే, నేను లేకపోయిన తరువాత ఈ లోకంలో నాకు సంబంధించి శేషించిపోయిన దాన్ని తలచుకొంటే... నా బాధల లోయకు లోతుఅందదు.

నాకోసం బాధపడి, జాలితో సానుభూతి చూపేవాళ్లు ఉండరు. నా గుండెల బరువు పంచుకొనేవాళ్లు లేరు. ఒక మనిషి లెక్కకు తక్కువైపోయాడని విచారించే దిక్కు లేదు.

నన్ను గుర్తుంచుకోవలసిన అవసరం ఎవరికీ ఉండదు. కనీసం నేను చచ్చిపోయినట్లు తక్కిన సమాజానికి తెలియజేయటానికి — మనసులో నాకోసం అనురాగం పెంచుకొన్న ఒక్క వ్యక్తీ బావురుమని ఏడువదు.

దిక్కులేని పక్షిలాగా ప్రపంచాన్ని వదిలి పెడతాను.

ఆవేదనతో కలిసిన ఆలోచన నా హృదయాన్ని బలహీనం చేసింది. కళ్లనిండా నీళ్లు నిండినయి. నన్నని ఏడ్పు నాకు తెలియకుండా నా అంతర్యంలో మొదలైంది.

ఆలోచించిన కొద్దీ నా పరిస్థితి నాకే జాలి పుట్టిస్తూ ఉంది.

ఏడ్చాను. అందరికీ వినపడుతుందేమో అన్న సంకోచం లేకుండా పెద్దగా ఏడ్చాను. నాకు తెలివి చేయలేదు.

లచ్చి పరుగున వచ్చింది.

"చినబాబుగారూ!" పసి పిల్లలాగా విల పించింది.

సంధ్య వచ్చింది. ఏ భావమూ లేని, ఒక నిశ్చల నిర్వికల్ప మూర్తిలాగా వచ్చింది. నా మంచంమీద కూర్చుంది. ఒత్తిగిలి పడు కున్న నన్ను లేపింది. కన్నీరు తుడిచింది. నా తల

# శిథిలశిఖరాలు

తన వక్షాని కదుముకుంది. చంటి బిడ్డలా ఆమె వక్షంలో ఒదిగిపోయాను.

లచ్చి వెళ్లిపోయింది.

బాధకూ, ఆనందానికీ అతీతమైన అనుభూతిలో, కాలం కదలిక గుర్తించలేని మైమరపులో గడిచిపోయిన కాలానికి కొలతబద్ద లేదు.

"బావా, నువ్వు యిల్లు వదిలిపెట్టి వెళ్లి పోవాలనుకొంటున్నావు కదూ!" సంధ్య గొంతులో నాకు తల్లి ఆదరణ గోచరించింది. నేను జవాబు చెప్పలేదు.

"నన్ను వదిలిపెట్టి ఎక్కడికీ వెళ్ళద్దు బావా! నా జీవిత మంతా నీ పాదసేవ చేసే భాగ్యం ప్రసాదించు." సంధ్య అడిగింది. ఆ మాటల్లో ఆమె అచంచలమైన నిర్ణయం తప్ప ఏ రకమైన బరువూ ధ్వనించ లేదు.

ఎప్పుడూ పొందని అనిర్వచనీయమైన— తృప్తికి సంబంధించిన— ఒక భావం ఆ మాటలు నాలో పుట్టించినయి. క్షణంలో గతాన్నంతా మరచిపోయాను. మనసు తేటగా ఉంది.

"వెళ్లను, సంధ్యా, నిన్ను విడిచి ఎక్కడికీ వెళ్లను." అప్పటి నా హృదయం విప్పి చెప్పాను.

ఆమె నా ముఖంలోకి సూటిగా చూచింది. లోతు తెలియని భావాల పోరాటం నాకు కన్పించింది. ఆనందంగా కళ్లు తుడుచు కొంటూ ఆమె లేచింది.

"విశ్రాంతి తీసుకో బావా!" ఆమె వెళ్ళుతూ అంది.

కన్పించే అంతవరకూ ఆమెనే చూస్తూ ఉండిపోయాను.

గది తలుపులువేసి, తేలిక పడిన హృదయంతో మంచం మీద పడుకొన్నాను.

* * *

సాయంత్రం ఊరునుంచి వచ్చాను. జబ్బుపడిన స్నేహితుని చూచి రావటానికి వెళ్లి నా మనసుకు పట్టిన మాలిన్యం వదిలించు కొన్నాను.

మగతలో, ఒళ్ళు తెలియని జ్వర తీవ్రతలో అతనన్న మాటలు, నా గుండెను కోసి, నాలోని ప్రతి జీవాణువును శోధించి ప్రశ్నించి, ప్రాణం లేని మానవు ఆకారాన్ని యింటి ముఖం పట్టించినాయి.

"ఎవర్ని పట్టిన కర్మ వాళ్లను నాశనం చేస్తుంది."

అతను నన్ను గురించి అనలేదు. నా అంతరాత్మ ఆ కర్మను నాకే అంటగట్టింది. ఈ ఒక్కమాట కాదు. అతని నోటినుంచి వెలువడిన ప్రతిమాటా నన్ను గుచ్చి గుచ్చి రెట్టించి శోధించింది.

ఇన్నాళ్లూ మత్తులో కునుకు తీస్తున్న— నేనుగాని, నాలోని వ్యక్తి స్పష్టంగా నా ముందు నిలబడితే నన్ను నేను కించపరచుకోవలసి వచ్చింది.

ఇల్లు చేరాను.

చైతన్య రహితంగా, కళా విహీనంగా కన్పించిన యిల్లు నా మనసుకు ప్రతిబింబం లాగా ఉంది.

నాకోసం ఎవరూ ఎదురుచూస్తున్న అలికిడి లేదు.

బిందె తీసుకొని లచ్చి ఎదురైంది.

ఏమో అడగాలనుకొన్నాను.

తేలికభావంతో చూచి తలగా నన్ను దాటి పోయింది.

కొరడాదెబ్బ పెళ్లుమని చరచినట్లయింది. తట్టుకోలేక పోయాను. శక్తిహీనత నాలో పరవళ్లు తొక్కుతూ ఉంది.

రెండడుగులు వేశాను.

మేడమీదికి వెళ్లా.

గుండెదడకు శ్రుతి కలుపుతూ పాదాలు నన్ను పైకి నెట్టుకొని పోయినయి.

మలుపు తిరిగాను.

రవి అన్నయ్య గది తాళం తీసి ఉంది.

నన్ను భయం ఆవరించింది. గుండె కొట్టుకొనటం కొన్ని క్షణాలు మాని వేసింది.

తప్పు చేసినవాడు నిజాయితీకి ఎదురు పడలేడు.

తప్పుకుపోవాలన్న తపన కాలాడనీయటం లేదు. నద్దు చేయకుండా ఆ గది దాటిపోయాను. నా గదిలో సంధ్య లేదు. మరొక్క అడుగు ముందుకు వేశాను.

సంధ్య ఆమె గదిలో కూర్చొని ఉంది. అటువైపు మళ్లి కిటికీలోంచి దేన్నో పరకాయించి చూస్తూ ఉంది.

"సంధ్యా!"


నా గొంతులో ధ్వని ఆగిపోయింది.

"సంధ్యా!"

తడి ఆరిన గొంతులో జీర కటువుగా ఉంది.

ఆమె ఉలికిపడి చూచింది. చివాలున లేచింది.

"మన్మా చంద్రం..రారా...బావ ఈ ఉదయం



ఆశాజీవి

చిత్రం—ఎస్. వి. రామారావు

(విశాఖపట్టణం-4)



సంధ్యాసమయంలో
చిత్రం— వి. సుగుణ (కరీంనగరం)

వచ్చాడు..."

విభ్రాంతి నన్ను నిండుగా కమ్ముకుంది. అవమానం గుండెను పిండుతూ ఉంది. నేను ఆమెకు భర్త నన్న విషయం కూడ మరిచి పోయింది. ఎన్నడో విన్న పిలుపు తిరిగి ఈనాడు శూలంలాగా గుచ్చుకుంది.

"సంధ్యా!" వికృతంగా అరచాను. నా కళ్లల్లో నెత్తురు వేగం పెంచుకుంది. మెదడులో రక్తం ఉడికి పోతూ ఉంది. పక్కగది తలుపు గడియ విడిన చప్పుడయింది.

సంధ్య జాలిగా చూచింది. దైన్యంగా మారిపోయింది. కాలు కదపలేదు. భారంగా ముఖం తిప్పుకొని అంది.

"నన్నుమన్నించు,చంద్రం. నన్నుమన్నించు."

ఆవేశం, కోపం, బాధ, సిగ్గు ఒక్కుమ్మడిగా నన్ను ముంచివేశాయి. పాత సంఘటనలు కళ్ల ముందు గిర్రున తిరిగినాయి. నాకోపం అర్థం లేనిది. అపరాధిని. పాపకూపంలోకి నన్ను నేను కూలద్రోసుకొని, ధీమాగా నిలబడదామని అనుకొంటే మాత్రం అంతరాత్మ అంగీకరించ వద్దూ?

నావేదన నన్ను అధఃపాతాళానికి అదిమి వేస్తూ ఉంది.

సంధ్యశీలం ఉదాత్తమైంది. ఆమెకు నేను తగను. కాని ఆమె నాది అయిపోయింది. నేనే నాంతాకు దానికి బాధ్యుణ్ణి.

అన్నయ్య పొత్తు అన్యాయంగా దోచు కొన్నాను. ఎదుటపడి "నన్ను మన్నించు,అన్న య్యా" అంటే అతను చిరునవ్వుతో నన్ను క్షమించి ఊరడించి పంపిస్తాడు.

అతని ఔన్నత్యం ముందు గాలికి ఎగిరే ఒగు డాకులా నేను తేలిక పడిపోతాను. ఆ శిక్ష అనుభవించలేను. ఆ హింసకు తాళలేను.

అన్నయ్యకు ఈ నీచమైన స్వరూపం చూపించలేను.

కడుపులో రంపపు కోత.

నా గుండెలో బాకు దిగవేసి, "నీ పాపానికి ప్రాయశ్చిత్తం అనుభవించు" అని అన్నయ్య అంటే, ఆ చివరిక్షణాల్లో కొన ప్రాణంతో అన్నయ్య పాదాల చెంత క్షమాభిక్ష వేడుకొని ఆనందంగా కన్ను మూయగలను. నా నేరానికి ఆమాత్రం శిక్ష భరించగలను.

అన్నయ్య నాకు ఆ పరిహారం విధించడు వాలో నేను కుమిలి కుమిలి అణగారి పోవా ల్సిందే.

సంధ్యతో ఏమీ మాట్లాడ లేను.

నిర్లిప్తంగా క్రిందకు దిగాను.

ఎదురుగా అమ్మ ఫోటో కన్పించింది.

నా రెండు చేతులతో ముఖం కప్పుకొన్నాను. నా అసహాయ స్థితికి విలవిల్లాడిపోయాను. నేను చేసిన ద్రోహం క్షమార్హమైంది కాదు.

అమ్మకు ఎదురుగా సోఫాలో చతికిల బడి పోయాను.

జీవంలేని అమ్మఫోటో నావైపే జాలిగా చూస్తూ ఉంది. నాకు తెలియకుండానే నా నే త్రాలు ఆర్ద్రమైపోయినాయి. కళ్లు మూసు కొన్నాను.

అమ్మ ఉంటే—ఈ ఘోరం జరిగి ఉండేది కాదు.

కాలం సానుభూతి చూపుతూ నిశ్శబ్దంగా నడిచిపోతూ ఉంది.

కళ్లు తెరిచాను. చుట్టూ మసకగా ఉంది.

మెట్లమీద అడుగుల సవ్వడి విన్పించింది.

తల వంచుకొని చీకటిలో చూస్తున్నట్టు దొంగచాటుగా దీక్షగా చూచాను.

రవి అన్నయ్య క్రిందికి వచ్చి బయటతోట వైపు సాగిపోయాడు.

నాదెస కన్నెత్తి కూడ చూడలేదు.

నా బాధనూ, ఆవేదననూ వెళ్లబుచ్చు కొనే మార్గం లేదు.

దిగులుతో మేడపైకి వెళ్లాను.

మేడపైన సంధ్య— పిట్టగోడ నానుకొని కూర్చుంది.

నేను నా గదిలోకి వెళ్లి కూర్చున్నాను.

కిటికీలోంచి తోట అంతా అణగారిపోయి కనిపిస్తూంది.

లోకాన్ని ఆవరించబోతున్న చీకట్లో— చీకట్లు ముసురుకొంటున్న హృదయంతో సంధ్య కూర్చొని ఉంది.

మేడముందు తోటలో—వాడిపోయి రాలి పోతున్న పూలతో, ఎండిపోయిన కొమ్మలతో బ్రతికి చెడిన మనుషుల్లా ఉన్నాయి పూల చెట్లు.

పూలచెట్ల మధ్య సగం శిధిలమై పోయి కూలిపోయే స్థితిలో ఉన్న సిమెంటు బెంచీ మీద అన్నయ్య నిర్వికల్పంగా కూర్చున్నాడు.

ఎదురుగా ఉన్న పాడు పడిన గుడివైపు దీక్షగా చూస్తున్నాడు.

ఉత్సాహంగా ఉండే అన్నయ్య—ఉద్రేకానికి ఆటపట్టయిన రవి అన్నయ్య—నిస్తబ్దుడై పోయాడు.

అన్నయ్యమీద జాలిపడగలిగే తాహతు నాకు లేదు.

అన్నయ్య గదిలో ఏదో క్రిందపడిన చప్పు డయింది. వెలుపలికి వచ్చాను. లచ్చి అగపడింది. విచారంగా ఉంది.

"బాబుగారి గదిలో మంచినీళ్లు పెట్టే కూజాతో నీళ్లు తీసుకొస్తున్నాను, చంద్రం బాబుగారూ. కూజా జారి క్రింద పడవెయ్యి నైపోయింది. ఈ యింటిలో యిలాటి దేదైనా జరిగితే ఆ రోజు తప్పకుండా ఏదో అశుభం జరిగి తీరుతుంది. ఇంటికాడ పసివాడికి జబ్బుగా ఉంది. వెళ్లొస్తాను బాబుగారూ..."

దాని ఆత్రుతకు అంతులేకుండా పోయింది. జవాబుకైనా ఎదురు చూడకుండా చకచకా క్రిందకు దిగిపోయింది. అంతా వింటున్న సంధ్య ఉన్నచోటునుంచి కదలలేదు.

ప్రాణంలేని నేను నాచోటికి చేరాను.

ఇంత విచిత్రమైన పరిస్థితిలో మనిషి ఎంతకాలం బ్రతకగలడో నాకు బోధపడటం లేదు. ఇంటికి వచ్చిన ఒక గంటలోను నేను పొందిన హింసకు నలిగిపోయిన నా హృదయమే సాక్షి.

కాని అంతకు మించి చేయగలిగిందేమీ లేని దురవస్థ.

లచ్చి గేటు ముందుకు వచ్చింది. పక్కనే పిల్లవాడు కుశలంగానే నడుస్తున్నాడు.

పిల్లవాడితో ఆమె దేవుని గుడి దగ్గరకు పోయింది. కొడుకుచేత ఆయన పాదాలకు మ్రొక్కించింది.

ఉన్నట్టుండి అన్నయ్య పెద్దగా కేక పెట్టాడు.

"లచ్చి!"

చాల భయంకరంగా విన్పించింది కేక. మరుక్షణంలో అన్నయ్య తానున్నచోట లేడు. వేగంగా పరుగెత్తుతున్నాడు. గుళ్లోకి వెళ్లాడు.

లచ్చిని, పిల్లవాణ్ణి బయటకు త్రోశాడు. తాను కదల బోయాడు.

బీభత్సకరమైన దృశ్యం చూడలేను.

"అన్నయ్యా!" భీకరంగా అరిచాను.

శిధిలమైన గుడి గోడల మీద కప్పగా ఉన్న పెద్దరాయి విరిగి దొర్లి అన్నయ్య మీద పడింది.

"బావా!" ఎడంలేని సంధ్యకేక.

చూపులకందకుండా మేడమీదనుంచి క్రిందికి దూకిన సంధ్య.

నాకు వెర్రెత్తిపోయింది.

ఏకాయెకిని క్రిందకు పరుగెత్తాను. అంతా అయిపోయింది.

లచ్చీ, బిడ్డా క్షేమంగా ఉన్నారు.

రాతికింద నలిగిపోయిన అన్నయ్య శరీరం లోంచి నెత్తురు వరద. పచ్చి నెత్తురు మధ్య రక్షణ పొందిన దేవుడు.

కొన్ని క్షణాల్లో జనం మూగారు.

రవి అస్తమించాడు.

నెత్తురు మడుగులో సంధ్య కొనారిల్లుతూ ఉంది.

నేను హతాశుణ్ణయి మిగిలిపోయాను.

హృదయవిదారకమైన ఆ దృశ్యం చూడ కుండా నా కనుగ్రుడ్లు పెల్లిపోతే నా మనసు ఎంత చల్లబడుతుంది. భగవాన్! నా యీ విన్నపం మన్నించవూ! ★